జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 12 | ఏప్రిల్, 2025 | పేజీలు 8



## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

వివరాలు 4లో

# శాంతి భద్రతల సమస్యల తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి



# రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ఆరోగ్యం, విద్య మాత్రమే మన భవిష్యత్తు తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి

### ఉచిత వైద్య శిబిరంలో కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను మెల్ల, మెల్లగా మాని వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలో ఆంధ్రా బ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై క్షేత్ర స్థాయిలో రైతులతో ఇంటారాక్ట్ అవుతున్న సమయంలో మనకు పూర్వపు జనరేషన్ తాతలు, బామ్మలు మన కంటే మంచి ఆరోగ్యంతో ఉండటం గమనించామని అన్నారు. నేడు వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రైతుల ఆరోగ్యం కన్నా ముఖ్యమైన అంశం మరొకటి లేదని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ రైతుల కోసం - మిగతా 4లో

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- సామాజిక అసమానతలను తొలగించడమే పూలే ఆశయం
- జ్యోతిబా పూలె స్ఫూర్తితో మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు
- కుల వివక్ష నిర్మూలనతో నవ సమాజ నిర్మాణం సాధ్యం
- పూలే 199వ జయంతి వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా - మిగతా 4లో




# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సండ్ర

**కల్లూరు, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** కల్లూరు లోని డివిన్ని కన్వెన్షన్ హాల్ యందు కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు అధ్యక్షతన నిర్వహించిన మండల ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశంలో ఖమ్మం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బీఆర్ఎస్ - మిగతా 6లో



# నిరంతరాయ శ్రమతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

జీవితంలో యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి


బొమ్మ విద్యాసంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




4 లో

# గాడ్సే వారసులను అడ్డుకుందాం రండి!

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజలకు పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన ఆరు నెలల్లోనే గాంధీజీ పై గాడ్సే తూటా పేల్చి హత్య చేశాడని, గాడ్సే ఆలోచన ధోరణిని అవలంబిస్తున్న ఆయన వారసులను అడ్డుకుందామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్లి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరంలో నిర్వహిస్తుంది. ఖమ్మం నగరం 47,35 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎలిబ్లాక్ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్లి అధ్యక్షతన నాళం సతీష్, యూసఫ్, వెన్నా పందు, బాలిని శ్రీనివాస్ నేతృత్వంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. కాలవొడ్డు రాజీవ్ గాంధీ విగ్రహం నుండి బురద రాఘవపురం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు నేతలు డివిజన్ కేంద్రాలలో సభలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనను కాపాడుకుంటూ లిజై బాపు, జై భీమ్, జై సంవిధాన్లి నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజలి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను ప్రజలు నిరసించాలన్నారు. దేశాన్ని పదేళ్లగా పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోందన్నారు. రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిస్తూ దృఢమైన సమాజాన్ని నిర్మిద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు (రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్)లి పాల్గొని ప్రసంగించారు . కాంగ్రెస్ నేతలు మిక్కిలినేని నరేంద్ర , కొప్పెర ఉపేందర్,కన్నం ప్రసన్న కృష్ణ, ముస్తఫా రఫీద బేగం,బాణాల లక్ష్మణ్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు, నరాల నరేష్ ఐ ఎన్ టి యు ఎ నగర అధ్యక్షుడు, బోజేడ్ల సత్యనారాయణ(AMC డైరెక్టర్), సింగం అంజయ్య, ఏకే రావు,వెంకన్న (SV టైలర్స్),బాలిని రమేష్, ఎస్.కె జాకీర్,నిమ్మలబోయిన సురేష్, ఎస్.కె . జానీ మియా,బద్రి, ఎస్.కె . జానీ,రేగు లింగుస్వామి,మరాఠీ రమేష్,గోపి, బొమ్మ ఉదయ్, లక్కీ ఉపేందర్, సముద్రాల శ్రీనివాస్, పత్తికొండ శ్రీను, ఎస్.కె . రషీద్. ఎస్.కె రజ్జి , తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మట్టా, దోమా

**సత్తుపల్లి, ఏప్రియల్ 11 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి బోనస్ గా రూ..500 రూపాయలు బోనస్ గా ఇచ్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు, నిరుపేదలు లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీని ఏర్పరచుకున్నారని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, ఏఈఓ, రైతులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీనజనుల సముద్ధరణకు అసమాన కృషి చేసిన పూలే

**సత్తుపల్లి, ఏప్రియల్ 11 (ప్రజా జ్యోతి) :** దీన జనుల సముద్ధరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలె 198వ జయంతి వేడుకలను పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం పూలే చిత్రపటం వద్ద పుష్పాలను ఉంచి నివాళి ఘటించారు. అంటరానితనంకుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు పూలే దంపతులు తమ జీవితాలను అంకితం చేసారని సృజన నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ,మధుసూదన రాజు అన్నారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి కొరకు విద్యాయాలయాన్ని,వితంతువుల సంక్షేమం కొరకు ప్రత్యేక గృహాన్ని ఏర్పాటు చేసిన త్యాగధనుడు పూలే అని అన్నారు. కార్యక్రమంలొ పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, విద్యార్థులు ఈ జయంతి వేడుకలో పాల్గొన్నారు.



## చిరుధాన్యాలలో అనేక పోషక విలువలు



**కారేపల్లి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** చిరుధాన్యాలలో అనేక పోషక విలువలు ఉన్నాయని తల్లి బిడ్డల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి కుమారి అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి సెక్టార్ లో గల గొల్లగూడెం అంగన్వాడీ ఒకటి, రెండు కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు వల్ల ఉపయోగాలు చిరుధాన్యాలతో వంటలు తయారుచేసి ప్రదర్శన పెట్టితల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూతక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలు సంపూర్ణ ఆరోగ్యానికి ఉపయోగపడుతుందన్నారు .వెయ్యి రోజుల ప్రాముఖ్యత పరిసరాల పరిశుభ్రత హ్యాండ్ వాష్ గురించి స్కూల్ పిల్లలకు తల్లులకు ప్రాక్టికల్ గా చూపించారు. అనంతరంప్రతిజ్ఞ, పోషణ పక్షం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం, పంచాయతీ సెక్రెటరీ అంగన్వాడీ టీచర్లు అరుణ, రాంబాయి,నాగలక్ష్మి ,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే సుఖప్రసవం అవుతారు

### ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి



**కల్లూరు, ఏప్రియల్ 11 (ప్రజా జ్యోతి) :** గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే సుఖ ప్రసవం అవుతారని సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు. కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో 1,13 అంగన్వాడి కేంద్రాల్లో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో నిర్మల జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తోపాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకున్నట్లయితే పట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఏ సి డి పి ఓ రత్తమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. సామాజిక వేడుకలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు నిర్వహించారు. పోషక విలువలతో తయారుచేసిన పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వాణిశ్రీ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల రాశుల వద్ద పడికాపులు కాస్తున్న అన్నదాతలు

### బీజేపీ నాయకులు గోలి మధుసూదన రెడ్డి



**తల్లాడ, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడలో రైతుల వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీ గోలి మధుసూధన రెడ్డి శుక్రవారం సందర్శించారు. రైతులు ఇన్ని రోజులు కల్లాలలో పడిగా పలు కాస్తుంటే ఈ ప్రభుత్వానికి కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ మందడపు సుబ్బారావు రవీందర్ తల్లాడ మండల అధ్యక్షుడు చల్ల నాగులు నాయకులు ఆపతి వెంకటరామారావు తేజావత్ బాలాజీ నాయక్ గాధ కృష్ణారావు పులి వెంకటేశ్వరరావు పెరిక కిరణ్ చల్లానరేష్ తమ్మిశెట్టి కృష్ణ సమ్మెట రాంబాబు రాయల రమేష్ ఉదగిరి రామారావు సంగీతం సాయి చంద్ పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి





**కారేపల్లి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** ఈనెల 27 తారీకున హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో మండల కేంద్రంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు సింగరేణి మండలం నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి విజయ వంతం చేయాలని మాజీ శాసనసభ్యుడు, ఆపార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ మదన్లాల్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ల ఆదేశాలతో బహిరంగ సభ సందర్బంగా శుక్రవారం ఖమ్మం జిల్లా సింగరేణి కేంద్రమైన కారేపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ వైరా నియోజక వర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని,నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బీఆర్ ఎస్‌కు ప్రజలు జేజేలు పలుకు తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రత్యేక రాష్ట్ర సాధనలో, తెలంగాణ అభివృద్ధిలో బీఆర్ఎస్ క్రియా శీలక పాత్ర పోషించిందన్నారు. 25 ఏళ్ల పార్టీ ఆవిర్భావ వేడుకలను వాడవాడలో పండుగలా నిర్వహించాలని కోరారు. బహిరంగ సభకు తరలి వెళ్లే పార్టీ శ్రేణులకు ప్రాధా న్యత ఇవ్వాలని స్థానిక నాయకులను కోరారు.సింగరేణి మండలం నుండి సుమారు 2000 మందిని బహిరంగ సభకు తరలించేందుకు మండల బాధ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. బహిరంగ సభకు వెళ్లే ముందు ఏప్రిల్ 27న అన్ని గ్రామాల్లో పార్టీ జెండా లను ఆవిష్కరించి బయలు దేరాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ముఖ్య మంత్రిగా కేసీఆర్ ఒకప్పుడు వెనుకబాటుకు గురైన

## మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్లాల్

తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారని గుర్తుకు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తిరిగి మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేం దుకు రాబోయే మూడున్నర ఏళ్లలో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాల గురించి ఈ రజి తోత్సవ సభలో పార్టీ అధ్యక్షులు దిశా నిర్దేశం చేయను న్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మంది బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అధికార వ్యామోహం కాకుండా అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అందించిన సుపరిపాలన విష యాన్ని ప్రజలు ఏనాటికి మరిచిపోర న్నారు. ఈ రజితో త్సవ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు కదిరి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేం దర్,మాజీ రైతు బంధు కన్వీనర్ హనుమకొండ రమేష్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసు ద్దీన్, ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు, జడల వసంత,సోమందుల నాగ రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీ లాల్, నాయకులు పేర్ని వెంక టేశ్వర్లు, డొంకెన రవీం దర్, మణికొండ నాగేశ్వర రావు, జాటోత్ వీరియా నాయక్, రాములు, ధారావత్ వికాస్, రాజేష్, తెలగర్ల రామారావు, జుంకీలాల్, భూక్యచందు నాయక్, బుల్లి అప్పారావు, హరీష్, నరేన్, తాత వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించి బీజేపీ ఉపాధ్యక్షులు సాయిచంద్



**తల్లాడ, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామంలోనఉపాధి హామీ పనులను బిజెపి తల్లాడ మండల ఉపాధ్యక్షులు సాయిచంద్ పరిశీలించి కార్మికులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎంపీడిఓతో మాట్లాడి వెంటనే బొబ్బిరేణి కట్టపైన జరుగుతున్న పనులు వెంటనే ఆపవలసిందిగా ఉపాధి హామీ కార్మికులకు వేరే దెగ్గర పని కల్పించాలి అని కోరారు. కలకోడిమ లోని బొబ్బిరాణి కట్ట సర్వే చేసిన తరువాత అక్కడ పనులు చేయవలసిందిగా ముఖ్యంగా ఏవిదమైన అవకాశం ఉన్న పంట కాలువలు పనులు చేపించవలసిందిగా ఎంపిడిఓ, ఫీల్డ్ అసిస్టెంట్ ను గ్రామ సెక్రటరీకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ప్రశాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు, ఉపాధి హామీ కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల42 వ డివిజన్ లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి ఈ కార్యక్రమంలో కుమ్మరి నరేష్,అశోక్,పాల్గొన్నారు



# మిస్ట్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

**సత్తుపల్లి, ఏప్రియల్ 11 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా అటానమస్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు గత నెల 5వ తారీఖు నుండి ఈ నెల 10వ తారీకు వరకు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలియజేశారు. అప్పటినుండి కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడా,సృజన, యువనిక అనే మూడు కమిటీల ద్వారా క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో కళాశాల విద్యార్థులు సీనియర్లు జూనియర్లు మంచి ప్రతిభ కనబరిచినారు. శుక్రవారం కళాశాల అన్ని బ్రాంచీల సమక్షంలో కార్నివాల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఐ కార్నివాల్ భాగంలో జోక్ బాక్స్ మరియు నేటి ఆధునిక ప్రపంచంలో పోటీలో భాగంగా వ్యాపార రంగంలో ఎలా రాణించాలో అనే అంశంలో భాగంగా మీద ఫుడ్ ఐటమ్స్ చక్కని రుచులతో వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ కొత్తూరు ప్రభాకర్ రావు, డైరెక్టర్స్ కందిమల్ల కృష్ణారావు, కొత్తూరు సత్యనారాయణ లు



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ ఎల్వీఆర్ దీక్షేయులు, అకాడమిక్ డైరెక్టర్ ఏవి శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి (అయ్యప్ప రెడ్డి)



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతిబి) :** స్థానిక4 డివిజన్ పరిధిలోని పాండు రంగా పురం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో 4 వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి (అయ్యప్ప రెడ్డి)పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. సూచనల ప్రకారం ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందించడం మరియు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు చెప్పడం ద్వారా ఆరోగ్యంగా మహిళలు ఉండేలా తగు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు ప్రజలకు ముఖ్యంగా మహిళలకు పిల్లలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తంగెళ్ల పల్లి శ్రీనివాస్,తీగల సతీష్ గౌడ్,మిరియాల రమేష్.సీడీపీఓ,సూపర్ వైజర్ ఏఎన్ఎం లు అంగన్వాడి సిబ్బంది స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కారేపల్లి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు రెండు లక్షల 40 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ,ఎంపీ కార్యాలయ ఇన్చార్జి చంద్రశేఖర్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ,బానోత్ రామమూర్తి,మల్లెల నాగేశ్వరరావు,డేగల ఉపేందర్, తోగరు శ్రీను, శ్రీకాంత్,మద్దేబోయిన మల్లేష్ ,ఎల్లంకి పిచ్చయ్య, సూరపు రెడ్డి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



# నిరంతరాయ శ్రమతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### జీవితంలో యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

### యవ్వనంలో అందుబాటులో ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవాలి

### బొమ్మ విద్యాసంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నిరంతరాయ శ్రమతో జీవితంలో మనం నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక బొమ్మ విద్యా సంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యువతకు తమ లక్ష్యంపై స్పష్టత అవసరమని అన్నారు. చిన్నతనం నుంచి ఇతరుల గైడెన్స్ తో మనం ఈ స్థాయికి వచ్చామని, ప్రస్తుతం మనకు ఏం కావాలి, మనం ఏం సాధించాలి అనే ప్రశ్న వేసుకుని ఆ దిశగా ప్రయాణం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. యువత జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, చిన్న, చిన్న సాధనలకు సంతృప్తి చెందవద్దని, శాస్త్రవేత్త అయితే ఇస్రోలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఐటీ రంగంలో ఎదగాలి అనుకుంటే గొప్ప కంపెనీల సీఈఓ స్థాయికి చేరుకోవాలనీ, ఐఏఎస్, ఐపిఎస్, ఉన్నతమైన స్పెషలిస్ట్ వైద్యులు, మరో నలుగురికి ఉపాధి కల్పించేలా పెద్ద పరిశ్రమ ఏర్పాటు వంటి లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు. యవ్వనంలో మనకు సంపూర్ణ శక్తి ఉంటుందని, వీటిని సంపూర్ణంగా వినియోగించుకుని గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. జీవితంలో శ్రమ లేకుండా మనకు ఏదీ రాదని, ధైర్యం దృఢ సంకల్పంతో పాటు శ్రమ కలిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఒకే రోజు ఏది సాధించలేమని, ప్రతి రోజు నిరంతరాయంగా కృషి చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. యువత కాంపౌండింగ్ కాన్సెప్ట్ పై అవగాహన పెంచుకోవాలని, ప్రతి రోజు కొంత అదనపు శ్రమ మనం నిరంతరాయంగా పెడితే అద్భుత ఫలితాలు వస్తాయని అన్నారు. మనందరికీ 35 నుంచి 40 సంవత్సరాల వరకు మాత్రమే పని చేసే అవకాశం ఉంటుందని, దీనిని సరిగ్గా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మనం చేసే పని శాశ్వతంగా ఉండి పోతుందని, అదే మనకు గుర్తింపు తీసుకొని వస్తుందని అన్నారు. మనం గొప్ప స్థాయి చేరుకున్న తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, మన గ్రామాన్ని, ఊర్లను అభివృద్ధి చేసేందుకు మరింత తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డా. గంజి వెంకట నారాయణ ను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ విద్యాసంస్థల చైర్మన్ బొమ్మ రాజేశ్వర రావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్య ప్రసాద్, ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ గంజి వెంకట నారాయణ, సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల, బొమ్మ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిక్షం, బొమ్మ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ్ భాస్కర్, బొమ్మ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ కిరణ్ జ్యోతి, బొమ్మ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రంజిత్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

(మొదటి పేజీ తరువాయి..)

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలకు కూడా పూలే స్ఫూర్తిగా నిలిచారని అదనపు కలెక్టర్ తెలిపారు. రిజర్వేషన్లకు ప్రాతిపదిక వేసింది కూడా పూలే అని అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరం అయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని, బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. మహిళల విద్యకు జ్యోతిబా పూలె ప్రత్యేక కృషి చేశారని, ఆయన భార్యకు ఉన్నతమైన స్థానం కల్పిస్తూ ఆ రోజుల్లోనే సమానత్వం చూపించారని, భర్త ఆశయాలకు జీవితాంతం కృషి చేస్తూ మహిళలను విద్యావంతులు తయారుచేయడంలో సావిత్రిబాయి పూలే నిమగ్నమయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలె స్ఫూర్తితో మెరుగైన విద్య అందించేందుకు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకున్నామని, విద్య కరికులంలో మార్పులు రావాలని దేశంలోని మహనీయుల జీవిత చరిత్ర వివరాలను చేర్చాలని అదనపు కలెక్టర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వివిధ సంఘ నాయకులు మాట్లాడారు. అంతకుముందు అదనపు కలెక్టర్, శ్రీ శ్రీ సర్కిల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి. జ్యోతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, బీఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జీ అయితగాని శ్రీనివాస్ గౌడ్, జాతీయ బిసి సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమాచార్యులు, దాసరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, దొడ్డి కొమురయ్య సినీ నిర్మాణ కమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కె.రోశయ్య యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్సూర్ యాదవ్, ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ షకీన, తెలంగాణ యాదవ సంఘం అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఉద్యోగులు, సాంస్కృతిక సారధి కళాకారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)



మాత్రమే ఉందని, రైతుల కష్టాలను తొలగింపుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నమ్మకం కోల్పోవద్దని, మా స్థాయిలో ఉన్న సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తామని అన్నారు. రైతులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను వదిలి వేయాలని కలెక్టర్ సూచించారు. లంగ్స్, లివర్ కిడ్నీ వంటి శరీర అవయవాలను మనం కాపాడుకోవాలని, ఇప్పటికే కాలుష్యం కారణంగా కొంతమేర ఆహారం కలుషితం అవుతుందని, దీనికి చెడు అలవాట్లు తోడైతే ఆరోగ్యం మరింత క్షీణిస్తుందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మనం తినే ఆహారంపై తప్పనిసరిగా శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో ఉన్న యువకుల ఆహారపు అలవాట్లు గమనించాలని, పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని, వారికి చెడు అలవాట్లు ఏవైనా ఉన్నాయోమో అని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో నడపాలని, ఆరోగ్యానికి మించి ఆస్తి మనం ఏమి ఇవ్వలేమని, ఆరోగ్యం, చదువు ఇది మాత్రమే మన పిల్లలకు మనమిచ్చే ఆస్తులను కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిఎఫ్ఎస్ఎస్ఎస్ చైర్మన్ బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం రూరల్ ఎంపిడివో కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల సమస్యల తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... హనుమాన్ జయంతి ర్యాలీ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సెక్టార్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ర్యాలీ నిర్వహించే ప్రాంతాల్లో సెక్టార్ ఆఫీసర్లు పర్యటించి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు... ఎప్పుడు, ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధిపథకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ బెట్టింగ్, మోసాలు , లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్ధానికులకు అవగాహన కల్పించి ప్రోత్సాహించాలని అన్నారు. విజబుల్ పోలీసింగ్ అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25 లోగా అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం అవివాహిత యువకులు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి):** 2025-2026 నియామక సంవత్సరానికి అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం జిల్లాలోని నిరుద్యోగ అవివాహిత యువకులు ఏప్రిల్ 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరిల వారీగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్), అగ్నివీర్ ట్రేడ్ మెన్ కు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అభ్యర్థులు వారి అర్హత ఆధారంగా ఏమైనా రెండు కేటగిరిలకు దరఖాస్తు చేసుకోవచ్చని, అదే విధంగా ఐటీఐ, డిప్లొమా, ఎన్ సి సి అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని, 13 భాషాలలో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆన్లైన్ విధానంలో చేపట్టడం జరుగుతుందని, అభ్యర్థులు www.joinindianarmy.nic.in సందర్శించి తమ పేర్లను ఏప్రిల్ 25 లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ తదుపరి అభ్యర్థులు జూన్ 2025 మాసంలో సంబంధిత వెబ్ సైట్ నుండి అడ్మిట్ కార్డు పొందవచ్చని, అప్డేట్స్ కొరకు వెబ్ సైట్, అభ్యర్థులు వారి ఈ- మెయిల్ ఐడిని పరిశీలించాలని, మెరిట్ ప్రకారం ఎంపిక ఉంటుందని, ఇతర వివరాలకు సికింద్రాబాద్ లోని రిక్రూట్మెంట్ కార్యాలయం ఫోన్ నెంబర్ 040-27740205లో సంప్రదించాలని ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరవలేనివి అని బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళోద్ధరణ కు కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణారావు, దుర్గారావు, షేక్ షర్ఫు ద్దీన్, మండల నాయకులు సయ్యుదు మోహినుద్దీన్, బాజా రామకృష్ణ, గోపి, నాగచారి, రమేష్, కాళంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పొట్టి శ్రీరాముల సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో కాసాని నాగేశ్వ రరావు, జెర్రిపోతుల సత్యనారాయణ. తోళ్ల సురేష్, లింగస్వామి, షేక్ ఖాసింసాహెబ్. మాదాసు ఆదాం, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ధాన్యం తరుగు తీయవద్దు

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

### నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపవద్దు

### ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** యాసంగి పంట కొనుగోలు సమయంలో మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం తరుగు తీయవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యాసంగి పంట కొనుగోలు ఖమ్మం జిల్లాలో ప్రారంభమైందని, జిల్లాలో 344 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటి వరకు 212 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేశామని, 25 కేంద్రాలు కొనుగోలు ప్రారంభించాయని, 13 కేంద్రాలలో ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో నమోదు చేశారని తెలిపారు. యాసంగి సీజన్ లో జిల్లాలో రైస్ మిల్లులకు ధాన్యం అలాట్మెంట్ చేశామని, కొనుగోలు ప్రక్రియకు మిల్లర్లు సహకారం అందించాలని అన్నారు. కొన్ని రైస్ మిల్లులలో బస్తాకు నాలుగు కిలోల తరుగు తీస్తున్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలులేదని అన్నారు. ధాన్యం తూర్పారా పట్టిన తర్వాత మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో నాణ్యత ప్రమాణాలను వ్యవసాయ విస్తరణ అధికారి సర్టిఫై చేయాలని, నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యత ప్రమాణాలు లేకుండా ధాన్యం పంపిస్తే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు మెమో జారీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. రైస్ మిల్లులు నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని, అనవసరంగా తరుగు పేరిట కోతలు విధించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో మరోసారి ధాన్యం భద్రపరిచే గోదాం ఖాళీ అవుతాయని, ఎటువంటి ఇబ్బందులు రావని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల దగ్గర ఏదైనా లోపాలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసమాన వ్యవస్థపై తిరుగుబాటు చేసిన గొప్ప సామాజిక ఉద్యమకారుడు పూలే : నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** అట్టడుగు వర్గాల కోసం అసమాన వ్యవస్థపై మొట్టమొదటిసారిగా తిరుగుబాటు చేసిన గొప్ప విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగిన జయంతి సభలో నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల జాడ్యం మన దేశంలో ఉందని కులం పేరుతో ఆధిపత్యం చేస్తూ సామాజిక ఆర్థిక దోపిడీ కొనసాగిందని దానికి వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. అణచివేతలకు మరియు అవమానాలకు గురవుతున్న అట్టడుగు వర్గాల ప్రజల తరఫున దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా వారి జీవితాలలో వెలుగులు నింపిన మహాయోధుడు అణగారిన ప్రజల పక్షాన పోరాటం చేసిన గొప్ప యోధుడు జ్యోతిరావు పూలే అని అన్నారు ఆయన చేసిన త్యాగాలను పోరాటాలను గుర్తు చేసుకుని స్ఫూర్తితో మనం ముందుకు పోవటమే ఆయనకి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. కానీ ఈనాడు మోడీ ప్రభుత్వం పూలే ఆశయాలకు తూట్లు పొడుస్తుంది అని ఆరోపించారు. విద్యారంగంలో పూర్తిగా ప్రయివేటీకరణ కు బార్లా తలుపులు తెరిచి చదువును "కొనే" పరిస్థితిని ఈ ప్రభుత్వం తెచ్చింది అని విమర్శిస్తున్నారు. బలహీన వర్గాల కోసం ప్రభుత్వ విద్యపై నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యాపై దృష్టి పెడితే దేశం అన్ని రంగాల్లో ముందు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు నాయకులు మెరుగు సత్యనారాయణ దొంగలు తిరుపతిరావు ఎంఏ జబ్బార్, ఎన్ మనోహర్ పి రమ్య, భూక్య శ్రీను, బోడపట్ల సుదర్శన్ వై శ్రీనివాసరావు, సదానందం, నెల్లూరి వీరబాబు నాగుల్ మీరా, నర్రా రమేష్, జే వెంకన్న బాబు తుడుం ప్రవీణ్ సుధాకర్, అమరావతి, పగడాల నాగేశ్వరరావు, గుమ్మడి బిక్షం రెడ్డి బి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాల కోసం పోరాడదాం

## ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భారతదేశ సంఘ సంస్కర్త, మహత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కోసం పోరాడదామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. మహత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు మాట్లాడుతూ శూద్రులకు చదువులకు దూరం చేసిన మనువాదాన్ని తోసిపుచ్చి చదువు ద్వారానే మనిషి విజ్ఞానవంతుడవుతాడని, మనువాదానికి వ్యతిరేకంగా మహత్మ జ్యోతిరావు పూలే పోరాడారన్నారు. మహిళలను తక్కువ చేసి చదువులు అవసరం లేదని వంటింటికే పరిమితం చేసిన మనువాదులకు వ్యతిరేకంగా 1948లో మహారాష్ట్ర పూణే నగరంలో స్త్రీలకు పాఠశాలను ఏర్పాటు చేసిన మహనీయుడు పూలే అన్నారు. సమాజసేవ కోసం సత్య సామాజిక సంస్థను ఏర్పాటు చేసిన సంఘ సంస్కర్త అన్నారు. పూలే ఆశయ సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు, తాటి -వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, నాయకులు గాదె -లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, తాటి నిర్మల, జ్వాలా నర్సింహారావు, మేకల రవికుమార్, పోటు పూర్ణచందర్రావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో కవిత సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమం ను నిర్వహించారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి.నాగమణి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించగలరు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నేడు విద్యుత్ వినియోగదారులకు తెలియచేయుమనవి ఏమనగా ఖానాపురం సబ్స్టేషన్ నుండి మమతా సబ్ఫ్టేషన్ కు కొత్త లైన్ వేయిచునం కావున సమయంఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలదు విద్యుత్ అంతరాయం కలుగు ఏరియా: రోటరీనగర్,వైరా రోడ్, ఇందిరానగర్, శ్రీ నగర్ కాలనీ, గోపాలపురం ,గొల్లగూడెం,ఏరియాలకు అంతరాయము కలదు కావున దయచేసి వినియోగదారులు సహకరించ గలరని మనవి.

## మహా అన్నదానం నిర్వహించిన అయ్యప్ప బృందం



**కల్లూరు, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలో కనకగిరి శివాలయం వద్ద హరిహర సుత అయ్యప్ప స్వామి జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా రాధాకృష్ణ నాయక్ గురుస్వామి ఆశీస్సులతో కాటేపల్లి రజనీకాంత్,మల్లాది బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారంతో ఉదయం అభిషేకం పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం మహా అన్నదానం సాయంత్రం స్వామి ఊరేగింపు మంగళ వాయిద్యాలతో కోలాట బృందంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు మూడు వేల మంది భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమానికి పసుమర్తి చందర్రావు,లక్కినేని రఘు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి కల్లూరు పట్టణ ప్రజలు,ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి,మాజీ జడ్పిటిసి లక్కినేని రఘు,హరిహర సుత అయ్యప్ప భక్త బృందం , భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



**నెలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన టార్పాలిన్ పట్టాలు, గన్ని బ్యాగులు, మంచినీరు వంటి సౌకర్యాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన పట్టాలు సరిపడ లేకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంటాలు వేసిన బస్తాలను సకాలంలో ట్రాన్స్పోర్ట్ చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. కాంటాలు వేసిన బస్తాలను 24 గంటల లోపు సంబంధిత మిల్లులకు ట్రాన్స్పోర్ట్ చేయాలని అవసరమైన గన్ని బ్యాగులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాలు పేరుతో మిల్లర్లు తరుకుతీస్తూ కోతలు పెడుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన వెంటనే కాంటాలలో జాప్యం చేయకుండా సకాలంలో పూర్తిచేసి రైస్ మిల్లులకు ట్రాన్స్పోర్ట్ చేయాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో బిల్లులు చెల్లించాలని, క్వింటాకు 500 రూపాయల బోనస్ ను రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, కట్టేకోల వెంకన్న పాల్గొన్నారు

# బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే 199 జయంతి నిర్వహణ



పూలే చిత్రపటానికి నివాళులర్పించిన పోచం నాగార్జున,కొమ్ము ప్రసాద్

**కూసుమంచిద, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం లో తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో.. బహుజన నాయకుల సమక్షంలో పూలే 198వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున మాట్లాడుతూ సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబా పూలే ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకం మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కూసుమంచి మండలం లోని మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలె చిత్ర పటానికి పోశం నాగార్జున, కొమ్ము ప్రసాద్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా కొమ్ము ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా మనమందరం నడుచుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున, దళిత బహుజన నాయకులు కొమ్ము ప్రసాద్, గిరిజన నాయకులు లింగన్న జాదవ్, బంజారా నాయకులు మంగ్య నాయక్, కమ్యూనిస్ట్ నాయకులు నర్సిరెడ్డి నాగిరెడ్డి, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ముఖ్య అతిథులుగా ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తహసిల్దార్ సుధీర్, వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి, ఏపీవో కే వెంకటేశ్వర్లు, సీసీ బండ్ల నాగేశ్వరరావు పాల్గొని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినారు రైతులు సకాలంలో తమ పంటని శుభ్రపరచుకొని తీసుకువచ్చి ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకొని లాభపడతారని మద్దతు ధర 2360 రూపాయలు కాగా దొడ్డు వడ్లకు గాను కింటాకు 2300 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని సన్న రకం వడ్లకు కింటాకు 500 రూపాయలు బోనస్ వస్తుందని కావున రైతులు అందరూ దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని అమ్ముకొని లాభపడతారని ఆశిస్తున్నామని అన్నారు తిరుమలాపాలెం మండలం మొత్తంలో 8 ఐకెపి సెంటర్లను ప్రారంభించామని బచ్చోడు, తిరుమలాయపాలెం, బీరోలు, దమ్మాయిగూడెం, జల్లేపల్లి మొత్తం మండల వ్యాప్తంగా 8 కేంద్రాలను ఓపెన్ చేశామని ఈ ఎనిమిది కేంద్రాల ద్వారా ప్రతి గ్రామంలోనూ రైతులు దళారుల చేతిలో నష్టపోకుండా దళారీలకు ధాన్యాన్ని అమ్మకుండా ఐకెపి సెంటర్స్ ద్వారా అమ్ముకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు కావున ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సుధీర్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి, ఏపీవో కే వెంకటేశ్వర్లు, సీసీ బండ్ల నాగేశ్వరరావు అధికారి, ఐకెపి నిర్వాహకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పేదలను దోచుకొని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని

## మోడీ దిష్టిబొమ్మ దగ్నం

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ డిమాండ్

**కూసుమంచి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ. 50 పెంచి ప్రజలపై రూ .3700 కోట్ల భారం వేసిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనం నుండి మండల కేంద్రం వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వంట గ్యాస్ ధర పెంపుతో పాటు పెట్రోల్ ఉత్పత్తులపై ప్రత్యేక సర్ చార్జీల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి ఆ సొమ్మును కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానం ప్రజలకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ అధికారంలోకి రాకముందు రూ. 380 ఉన్న సిలిండర్ ధర ప్రస్తుతం రూ .905 కు పెరిగిందని అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుకుంటూ పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మత రావు మాట్లాడుతూనిత్యవసర సరుకు ధరలతో పాటు, గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్రంలో మోడీ వచ్చిన తర్వాత అడ్డగోలుగా రేట్లు పెంచుతూ ప్రజల కష్టాల్ని కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా దోచిపెడుతున్నాడని ఆయన విమర్శించారు. గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాంగా ఉందని విమర్శించారు.

**మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.**

పెంచిన గ్యాస్, పెట్రోల్ ఉత్పత్తుల ధరలను తగ్గించాలని నివసిస్తూ.. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎర్ర శ్రీకాంత్ ఆశయాలను ముందు తీసుకెళ్లాలి బండి రమేష్. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



ఎర్ర శ్రీకాంత్ సిపిఎం జాతీయ మహాసభలు జరుగుతున్న ప్రాంగణంలో తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో చనిపోవడం చాలా బాధాకరమని ఆయన లేని లోటు పార్టీకి తీరని నష్టం అని ఆయన లేకున్నా ఆయన ఆశలను ముందుకు తీసుకెళ్లటం మన తక్షణ కర్తవ్యం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఎడవల్లి పద్మా రెడ్డి భవనంలో ఆయన సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం అత్యున్నత మహాసభ జాతీయ మహాసభల్లో ప్రతినిధిగా పాల్గొని ,మహాసభల్లో మృతి చాలా బాధాకరమని ఆయన లేని లోటు ముఖ్యంగా ఖమ్మం త్రీ టౌన్, ఖమ్మం పట్టణానికి తీరంలోటని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరం ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నతనం నుండి సిపిఎం పార్టీ పట్ల అంకితభవంతో పనిచేసారని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సిఐటియు, పార్టీలో వివిధ హోదాలలో పనిచేసి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా క్రమశిక్షణతో ఎదిగిన నాయకుడని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో మనందరం పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి,యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, తాళ్ళూరి వెంకటేశ్వరరావు మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు వెంగళరావు, జువ్వాజి శీను, చీర్ల రాధాకృష్ణ, వెంకటయ్య, డాక్టర్ బాబురావు, చారి, వెంకన్న, వివిధ గ్రామశాఖ కార్యదర్శులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో అంకమ్మ మహాలక్ష్మమ్మ ఊరేగింపు

## ట్రాక్టర్ నడిపిన ఆలయ చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు

**తల్లాడ, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి న్యూస్) :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో వెలసిన గ్రామ ఇలవేల్పులు అంకమ్మ మహాలక్ష్మిమ్మ మద్దిరావమ్మ ల జాతర ఈనెల 10 నుండి 14 వ తారీకుఖు వరకు శుక్రవారం ఊరేగింపు కార్యక్రమంలో అంకమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు స్వయంగా తానే అమ్మవార్ల ఊరేగింపు ట్రాక్టర్ నడుపుతూ యువతను ఉత్సాహపరిచారు. అదేవిధంగా రెండవ రోజు శుక్రవారం కార్యక్రమంగా అమ్మవార్లను ఊయలలూపు కార్యక్రమం, అదేవిధంగా రాత్రి 9 గంటలకు జలబిందులతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని దేవాలయ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,దొడ్డ చిన్న



శ్రీనివాసరావు,పేరసాని నరసింహారావు,దిరిశాల వెంకటయ్య,గోన వేలాద్రి, జాతర కమిటీ వాలంటీర్స్, పాల్గొన్నారు.

# మంత్రి గారు మా గ్రామ సమస్యలు పరిష్కరించండి

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీలో గత 20 సంవత్సం లుగా కుంటుపడి అభివృద్ధికి నోచుకోకుండా అయిందని ఇస్లావత్ గడ్డం రవి తమ ఆవేదనను వ్యక్తం చేశాడు మా గ్రామపంచాయతీ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని గురువారం తండాలో జరిగిన సిసి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కి తమ ఆవేదనను విన్నవించడం జరిగింది ఇస్లావత్ గడ్డం రవి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగినేటి శ్రీనివాస్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు ఇస్లావత్ తండలో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని, గ్రామంలో సైడ్ డ్రైనేజ్ లేకపోవడం తో ప్రజలు వాడుకుంటున్న నీళ్లు బజార్లోకి వెళ్లి నిల్వ ఉండడంతో దోమలు విపరీ తంగా అయ్యాయని గ్రామం లో నిర్మించిన సైడ్ కాలువలు పూడిక తీయక మురు గుతో గబ్బు కొడుతున్నాయని, అభివృద్ధికి ఆమడ దూరంలో గత 20 సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీ నిర్మానుషంగా మారిందని, పారిశుద్ధ్య మొత్తం పడకేసిం దని, గత 20 సంవత్సరాల నుంచి మా



గ్రామ పంచాయతీలో కుటుంబ పాలన నడుస్తుందని ఏ అభివృద్ధికి నోచుకోకుండా గ్రామం మొత్తం దుర్గంధం వెదజల్లు తుందని వీధిలైట్లు లేక రాత్రిపూట జనాలు బజార్లకు రావాలంటే భయపడు తున్నారని, మంచినీళ్ల కొరత పై దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉందని గ్రామంలో ఎలక్ట్రిసిటీ ప్రాబ్లం చాలా ఉందని, స్తంభాలకు కరెంటు వైర్లు పూర్తిగా చేతులకు అందేలా పూర్తిగా కిందికి వేలాడుతున్నాయని, తక్షణమే కరెంటు లైన్లను వైర్లు పైకి లాగించాలని గ్రామం మొత్తంలో కూడా ఒకటే బోరు ఉందని మరో బోరు శాంక్షన్ చేపించి దాహార్తి ని తీర్చాలని గ్రామపంచాయతీ బిల్డింగ్ శిథిలావస్థల ఉన్నదని అభివృద్ధి పథంలో మా గ్రామ పంచాయతీని ముందు నడిపించే లాగా చర్యలు తీసుకోవాలని మా గ్రామా అభివృద్ధికి తగినన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధిలో తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా మంత్రి ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఇస్లావత్ గడ్డం రవి, ఇస్లావత్ రాజా, నాగేష్, దేవీసింగ్, దుబలో తదితరులు పాల్గొన్నారు.

# బహుజన బాంధవుడికి ఘన నివాళి!

## ఘనంగా నివాళులర్పించిన పొలిటికల్ లీడర్లు, వివిధ పార్టీల నాయకులు



**కూసుమంచి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు మండల నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆశాదీపంలా సంఘ సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. బాలికల విద్య కోసం 1948లో పూణేలో మొదటి స్కూల్ ను స్థాపించారన్నారు. కూసుమంచిలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొహమ్మద్ హఫీజుద్దీన్, రేలా వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూలే సామాజిక కట్టుబాట్లను ఎదిరించి, కుల వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. ఇతరానికి జ్యోతిబాపూలే ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు మొహమ్మద్ రఫీ, చెన్నా మోహన్ రావు, భారీ వీరభద్రం, గుండా లింగారెడ్డి, బెల్లంకొండ శరత్, గోవింద యల్లయ్య, పుల్లయ్య, సైదానాయక్, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

రజతోత్సవ బహిరంగ సభ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుందని అన్నారు. 10 లక్షల మందితో జరిగే సభకు గ్రామ గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు.రజతోత్సవ సభ రాష్ట్రంలో గులాబీ పండగ వలె జరుపుకుంటున్నామని,ఈ పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కల్లూరు మండలం నుంచి పెద్ద ఎత్తున కదలిరావాలని వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.తదనంతరం సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని,ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఉదయం పార్టీ జెండా ఆవిష్కరించాలని,కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకు దిశానిర్దేశం చేశారు. వరంగల్లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఊరూరు నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు తరలి రావాలని తెలిపినారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారి విధానాలను ఎండగట్టేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు.బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఇప్పటినుండే కష్టపడి పని చేయాలని కోరారు.ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేయకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు.రుణమాఫీ,రైతు భరోసా పథకాల్లో రైతులు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గుణపాఠం తప్పదు అన్నారు.కేసిఆర్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పనులు ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదని ప్రజలే చెబుతున్నారని అన్నారు.ఆస్తులు అమ్మడం అప్పులు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని విమర్శించారు.

**అనంతరం రజతోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.**

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు కట్ట అజయ్ కుమార్,లక్కీనేని రఘు,కాటంనేని వెంకటేశ్వరరావు,దేవరపల్లి భాస్కరరావు,కొరకొప్పు ప్రసాద్, పెడకంటి రామకృష్ణ,సిహెచ్ కిరణ్ సొసైటీ చైర్మన్లు,బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు, సర్పంచులు,మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుక



**పెనుబల్లి, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం వివిఎం బంజర రింగ్ సెంటర్ నందు జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపతానికి రిటైర్డ్ టీచర్ శెట్టి వెంకటేశ్వరావు పూలమాల వేయగా, సభా కార్యక్రమానికి తాండరాజేశ్వరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సంఘ సేవ కార్యక్రమాలను కొనియాడుతూ మహిళా విద్యా వ్యాప్తి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు, సిపిఎం మండల నాయకులు తడికమళ్ళ చిరంజీవి, నల్లమల్ల అరుణ ప్రతాప్, సీ.ఐ.టీ.యూ. నాయకులు చీపు వెంకటేశ్వరరావు, హమాలి యూనియన్ నాయకులు మిద్దె స్వామి, రిక్షా కార్మిక సంఘం సడిం రాజు, బుర్రి సీతారాములు, మరియు మల్లెల శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నాయకులు మరీదు చంద్రశేఖర్, యం వాసు, రమణ, టైలర్స్ యూనియన్ సీనియర్ నాయకులు ఎస్.కె అబ్దుల్, తదితరులు పాల్గొని జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పించడం జరిగింది.

## అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుక



**పెనుబల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం వంగా ముత్యాలబంజర్ గ్రామపంచాయతీ పరిధిలోని యన్ యస్ పి కాల్వ వద్ద కొలువైనటువంటి దుర్గా మల్లికార్జున స్వామి వారి దేవాలయం మరియు శివాలయంలో శుక్రవారం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలను ఆలయ అర్చకులు సోము నాగేంద్రాఆచారి నిర్వహించగా ఆలయ నిర్వహకులు యారం వెంకటేశ్వరరావు జయమ్మ దంపతులు మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైవే సేఫ్టీ రూల్స్ పాటించండి

## సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐ ముత్తు లింగంకు వినతిపత్రం



**పెనుబల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** ఇటీవల కాలంలో పెనుబల్లి మండలంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారే తప్ప ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం లేదని, ఈ కారణంగానే గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన స్కూల్ విద్యార్థి ప్రాణాలు కోల్పోవడం జరిగిందని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు అన్నారు. పెనుబల్లి మండలం లోని ప్రమాద ప్రదేశాలను గుర్తించి ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రథమంగా పెనుబల్లి ప్రభుత్వ హాస్పటల్ నుండి వస్తున్న రహదారునికి ఆపోజిట్ గా ఉన్న నేషనల్ హైవే రోడ్డు దాటే సందర్భాలలో అనేకమందికి యాక్సిడెంట్లు ఐ ప్రాణాలు కోల్పోతున్నారని, తక్షణమే రోడ్డు హైవే వారు, మరియు పోలీసు వారు సహకారంతో ఇటువంటి దుర్ఘటనలను అదుపు చేయటానికి తగిన ప్లాను రూపొందించాలని, సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సి.ఐ ముత్తులింగం గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఇందుకు సిఐ ముత్తులింగం సానుకూలంగా స్పందించారని, తక్షణమే నివారణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు, మండల కమిటీ సభ్యులు తడికమల చిరంజీవి, వేణువు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన జీవితాలకు అక్షర జ్ఞానం నేర్పిన మహనీయుడు పూలే

## సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుక శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అణగారిన జీవితాలకు అక్షర జ్ఞానం నేర్పిన మహనీయుడు, అట్టడుగు జాతుల ఆత్మగౌరవం కోసం పోరాడిన పితామహుడు జ్యోతిరావ్ పూలే ఆశయాలను సాధిద్దాం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు, తిరుమలయపాలెం మండల కేంద్రంలో కేవీపీఎస్ సిపిఎం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పూలమాలేసి నివాళు లర్పించారు అనంతరం సభ జరిగింది ఈ యొక్క సభను ఉద్దేశించి కొమ్ము శ్రీను మాట్లాడుతూ పురుషులను మేల్కొల్పి అక్షర జ్ఞానం బోధించిన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అనగారిన జీవులను, ఎనకబడిన బ్రతుకులను జాగృతం చేసిన మానవత్వ విలువలకై త్యాగించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, అగ్రకుల అహంకారాన్ని మనువాదుల విష ప్రచారాలను మొక్క దశలోనే తుంచినా మహాత్మ పూలే అని ఆయన కొనియాడారు భారత దేశంలో 3500 సంవత్సరాలుగా మానవ హక్కులైనా విద్యకు, ఆస్తికి, ఆత్మగౌరవానికి దూరంగా ఉంచబడిన శాఖలు శాఖలుగా ఉన్న అసమాన వ్యవస్థపై మొట్టమొదటిసారిగా తిరుగుబాటు ఎగరవేసిన గొప్ప విప్లవ సామాజిక పితామహుడని ఆయన కొనియాడారు ఫూల్ మాలి అనే బీసీ కులంలో జన్మించిన ఆయన జీవితమంతా సమాజంలోని అట్టడుగు జాతుల కొరకు పోరాడిన జ్యోతిరావు పూలే అని తను ఇరవై ఒక్క సంవత్సరాల వయసులో ఆధిపత్య కులాలను ఎదిరించి, అంటరాని కులాలు వారికోసం మొట్టమొదటిసారిగా పాఠశాలను స్థాపించిన మహనీయుడని ఆయన కొనియాడారు ఆయన ఆశయాలు సాధించటం కోసం ప్రజలందరూ ముందుకు కదలాలని వారి పిలుపునిచ్చారు యొక్క కార్యక్రమంలో కొమ్ము నాగేశ్వరరావు, ప్రజా గాయకుడు కొమ్ము రమేష్, కటుకూరి శ్రీనివాసరెడ్డి, మారపోగు నాగయ్య, విద్యాసాగర్, ధోని, పెళ్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తపల్లి కుశల్ వంశీ



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన కొత్తపల్లి కుశల్ వంశీ ఇటీవల జరిగిన గ్రూప్ 1 పరీక్షలలో జనరల్ కేటగిరీలో 63వ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికయి శిక్షణకు వెళ్తుండటంతో మొట్టమొదటిసారిగా మండల తాహసిల్దార్ జి.సుధీర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మండల తహసిల్దార్,రెవిన్యూ సిబ్బంది కుశల్ వంశీ కి శాలువా కప్పి అభినందించారు. అనంతరం వారు ఒకరికి ఒకరు మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు, ఆర్ ఐ -1 రేస్ వీరయ్య, సీనియర్ అసిస్టెంట్ వసీం, జూనియర్ అసిస్టెంట్ రాధిక, ఆఫీస్ సిబ్బంది, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్న పోలీసులు



**పెనుబల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం ఆర్టీసీ బస్సులో అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు 1 కేజీ 110 గ్రాములు గంజాయిని శుక్రవారం మధ్యాహ్నం వివిఎం బంజర పోలీసులు నమ్మదగ్గ సమాచారం మేరకు వి.ఎం బంజర్ బస్టాండ్ లో పట్టుకున్నారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన బోయిన వెంకటరమణ ఒరిస్సా నుండి అక్రమంగా గంజాయిని భద్రాచలం విజయవాడ వెళ్లే బస్సులో తరలిస్తున్నాడన్న సమాచారంతో పెనుబల్లి ఎస్ఐ కె వెంకటేష్ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా వ్యవహరించి వెంకటరమణను, అతని వద్ద ఉన్న గంజాయిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.